నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

మంగళవారం 14 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 14, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు PAGES : 12

# బీజేపీ.. బీసీల వ్యతిరేకి




• సొంత గూటికి ఉమ

▲ హైదరాబాద్‌లో తుల ఉమకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

- ఆ పార్టీకి బిల్డప్ ఎక్కువ.. పని తక్కువ
- బీసీ మహిళకు టికెట్ ఇచ్చి గుంజుకోవడం అన్యాయం?
- బీఫాం ఇవ్వకుండా అవమానించడం బాధాకరం
- తుల ఉమ ఇంటి బిడ్డగా తిరిగి రావడం సంతోషం
- ఆమెకు సముచిత గౌరవం కల్పిస్తాం
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్
- హైదరాబాద్‌లో ఉమకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అమాత్యుడు
- కమలం పార్టీని నమ్మితే మిగిలేది ఏమీ ఉండదు : తుల ఉమ

‘బీసీల వ్యతిరేకి బీజేపీ. ఆ పార్టీకి బిల్డప్ ఎక్కువ, పని తక్కువ. బీసీ మహిళకు టికెట్ ఇచ్చి గుంజుకోవడం, ఆఖరి నిమిషంలో బీఫాం మరొకరికి ఇచ్చి అవమానించడం చాలా బాధాకరం. సీనియర్ నాయకురాలు తుల ఉమక్కకు అన్యాయం జరగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్న’ అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లో తుల ఉమను గులాబీ పార్టీలోకి ఆహ్వానించి, మాట్లాడారు. ఆమె మా ఇంటి బిడ్డగా తిరిగి రావడం సంతోషంగా ఉందన్నారు. ఆమెకు గతంలో ఉన్న హోదాకంటే మరింత సమున్నత హోదాను ఇచ్చి పార్టీ గౌరవించుకుంటుందని, అందుకు సంబంధించిన బాధ్యతను తానే స్వయంగా తీసుకుంటానని స్పష్టం చేశారు.

- వేములవాడ/కథలాపూర్, నవంబర్ 13

.. 10లో

# కాంగ్రెస్ వస్తే అంధకారమే

- కల్లబొల్లి మాటలు నమ్మితే గోసపడుతం
- బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- ఎవరూ కావాలో మీరే ఆలోచించాలి
- పనిచేసే వారికే పట్టంకట్టాలి
- సేవే లక్ష్యంగా వస్తున్న నన్ను ఆశీర్వదించండి
- వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

.. 3లో



వేములవాడ రూరల్ : తుర్కాశినగర్‌లో చెట్టు కింద కూర్చొని కార్యకర్తలతో ముచ్చటిస్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

# 13 నియోజకవర్గాలు..

# 31,80,821 మంది ఓటర్లు

Vote



- గత ఎన్నికలతో పోలిస్తే భారీగా పెరుగుదల
- కొత్తగా 3,93,272 మంది ఓటర్లు
- నెల రోజుల్లోనే 68,538 మంది నమోదు
- ఈ నెల పదో తేదీనే తుది జాబితా విడుదల
- పదకొండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మహిళలే అత్యధికం

వివరాలు 2లో..



అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషన్ తాజాగా తుది ఓటరు జాబితాను విడుదల చేసింది. ఉమ్మడి జిల్లా పరిధిలోని పదమూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 31,80,821 ఓటర్లు ఉన్నట్టు ప్రకటించింది. ఆ లెక్కన చూస్తే.. గత ఎన్నికకు, ఈ ఎన్నికకు భారీగా పెరుగుదల కనిపిస్తున్నది. 2018తో పోలిస్తే కొత్తగా 3.93 లక్షల పైచిలుకు ఓటర్లు నమోదు కాగా, గతంలో ఒక ఎన్నికకు మరో ఎన్నికకు మధ్య రెండు లక్షలకు మించి ఓటర్లు నమోదైన దాఖలాలు లేవని స్పష్టమవుతున్నది. ఈసారి కరీంనగర్, రామగుండం మినహా మిగిలిన పదకొండు నియోజకవర్గాల్లో మహిళలే అత్యధికంగా ఉన్నట్టు తేలింది. అయితే, తుది జాబితా రావడం, నామినేషన్ల పరిశీలన ముగియడంతో అంతటా రాజకీయ వేడి కనిపిస్తున్నది.

- కరీంనగర్, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

..12లో

# గడపగడపనూ తట్టండి

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ ➤



- సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లండి
- ఇన్‌చార్జిలు ముమ్మర ప్రచారం చేయండి • అభివృద్ధిపై ప్రజలతో చర్చించండి
- ప్రతిపక్షాల అసత్య ప్రచారాన్ని ఎండగట్టండి
- బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పనిచేయండి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- గంగాధర, బోయినపల్లి బూత్ కమిటీల సమావేశంలో ఇన్‌చార్జిలకు దిశానిర్దేశం

..12లో

## రామన్నకే జై

- మంత్రి కేటీఆర్‌కు సబ్బండవర్గాల మద్దతు
- ఇంటింటా పార్టీ శ్రేణుల విస్తృత ప్రచారం

.. 5లో

# కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం

గంభీరావుపేట: మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న కొండూరి రవీందర్‌రావు



- ఇంటింటికీ వెళ్లి మద్దతు కూడగడుదాం
- అభివృద్ధిని చూసే పార్టీలోకి చేరికలు
- నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు
- బీఆర్‌ఎస్‌లోకి పెద్దసంఖ్యలో నర్మాల బీజేపీ నాయకులు